# ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ | సంపుటి: 19 సంచిక : 73 | శనివారం 15, నవంబర్ 2025 | పేజీలు: 08 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamabad-Adilabad -Vijayawada-Guntur-Vizag-Kurnool | www.prajaswaramdaily.com





## ఓటమితో కుంగిపోం

### గోడకు కొట్టిన బంతిలా వెనక్కి వస్తం

ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తూనే ఉంటాం

ఈ ఓటమి మమ్మల్ని బలంగా నిలబెడుతుంది

ప్రజా సమస్యలపై పోరాడుతాం.. మళ్లీ తిరిగి పుంజుకుంటాం

గులాబీ పార్టీ క్యాడర్‌కు ధన్యవాదాలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమి వచ్చినప్పటికీ, బీఆర్ఎస్‌లో నిరాశకు తావులేదని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టంచేశారు. ప్రధాన ప్రతిపక్షంగా పార్టీ పోషిస్తున్న పాత్రను ప్రజలు గమనించారని, ఈ ఓటమి తమను మరింత బలంగా నిలబెడుతుందని ఆయన వ్యాఖ్యానించారు. ఓటమిపై పూర్తి స్థాయి ఆత్మపరిశీలన చేసి, భవిష్యత్ వ్యూహాన్ని సరిచేసుకుంటామని కూడా సంకేతాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ చేసిన వ్యాఖ్యల్లో రెండు అంశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మొదటిది – ఈ ఎన్నికలో జరిగిన అక్రమాలపై పార్టీ ఇంకా పోరాటం కొనసాగించబోతోంది. అభ్యర్థి సొంత తమ్ముడికి మూడు ఓట్లు ఉన్నాయన్న ఆరోపణను ఆధారాలతో ఎన్నికల కమిషన్ మరియు కోర్టులో ముందుకు తీసుకెళ్తామని ఆయన మరోసారి స్పష్టం చేశారు. అంటే, ఈ ఓటమి తర్వాత కూడా రాజకీయంగానూ, న్యాయపరంగానూ బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని సూచించారు. పార్టీ అంతర్గత ఐక్యతపై, కార్యకర్తల మనోబలంపై కేటీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టారు. హరీశ్ రావు, రవీందర్ రావులు వ్యక్తిగత

మిగతా 2లో

# బిహార్‌లో ఎన్డీయే సునామీ

203 స్థానాలు గెలుచుకొని జయకేతనం

చతికిలపడ్డ మహాగట్ బంధన్

నితీశ్ కుమార్‌కు దక్కిన మహిళా ఆదరణ

డబుల్ ఇంజిన్ సర్కారును కోరుకున్న జనం

**నేషనల్ బ్యూరో, ప్రజాస్వరం :**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు శుక్రవారం పూర్తిగా వెల్లడయ్యాయి. బీజేపీ నేతృత్వంలోని జాతీయ ప్రజాస్వామ్య సంఘం (ఎన్‌డీఏ) 243 స్థానాల్లో 203 స్థానాలు గెలుచుకుని ఘన విజయం సాధించింది. 2020లో 125 స్థానాలతో సన్నిహితంగా గెలిచిన ఎన్‌డీఏ ఈసారి భారీ మెజారిటీతో అధికారాన్ని నిలబెట్టుకుంది. బీజేపీ 91 స్థానాలు, జేడీ(యూ) 81 స్థానాలు, ఎల్‌జేపీ (రామ్‌విలాస్) 21 స్థానాలు, హిందుస్తానీ అవామ్ మోర్చా 4 స్థానాలు మరియు ఇతరులు 6 స్థానాలు గెలుచుకున్నాయి. మహాగట్‌బంధన్ కేవలం 42 స్థానాలకు పరిమితమైంది, ఇందులో ఆర్‌జేడీ 27, కాంగ్రెస్ 4, లెఫ్ట్ పార్టీలు 8 మరియు ఏఐఎంఐఎం 3 స్థానాలు గెలుచుకున్నాయి. ఎన్‌డీఏ ఓటు షేర్ 47.2 శాతంగా (2020లో 37 శాతం) పెరగగా,

మిగతా 2లో





## రెండేండ్ల పాలనకు ప్రజాతీర్పు

కేటీఆర్ అహంకారం తగ్గించుకోవాలి

ప్రజల మద్దతు మాకు ఉంది

ఫేక్ సర్వేలు, ప్రచారాలు ఆపాలి

హైదరాబాద్ నుంచి ఎంతో ఆదాయం వస్తోంది

ఈ నగరాన్ని మరింత బాగా తీర్చిదిద్దుతాం

జూబ్లీహిల్స్ ఫలితాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

02



## బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిరస్కరించారు



జూబ్లీహిల్స్ ఫలితంపై కాంగ్రెస్‌లో సంబరాలు

బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిరస్కరించారు: సీతక్క

లోకల్ బీసీ నాయకుడు నవీన్ యాదవ్‌కే ప్రజల మద్దతు

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుతో ఆ పార్టీ నాయకులు సంబరాల్లో మునిగిపోయారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఫలితాలపై మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ.. స్థానిక రాజకీయాలన్నీ ప్రజలకు స్పష్టంగా తెలుసు

మిగతా 2లో

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జయకేతనం

## 24,729 ఓట్ల మెజార్టీతో నవీన్ యాదవ్ గెలుపు

### నిజమైన ఎగ్జిట్ పోల్స్..

సెగ్మెంట్ చరిత్రలో ఇదే అత్యధిక మెజార్టీ

ఫలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యూహం

కేటీఆర్ వన్ మ్యాన్ షో అట్టర్ ఫ్లాప్

కాంగ్రెస్ పార్టీకి అన్ని వర్గాల మద్దతు

ఫలించిన పోల్ మేనేజ్‌మెంట్ వ్యూహం

చతికిల పడ్డ భారతీయ జనతా పార్టీ

**తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఆ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ జయకేతనం ఎగురవేశారు. తన సమీప ప్రత్యర్థి, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్లకుపైగా మెజార్టీతో ఆయన గెలుపొందారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలోనే ఇది అత్యధిక మెజార్టీ కావడం గమనార్హం. ఓట్ల లెక్కింపు మొదలైన దగ్గరి నుంచే నుంచే నవీన్ యాదవ్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించారు. రౌండ్ రౌండ్‌కూ అది మరింత పెరిగింది. ఏ ఒక్క రౌండ్‌లోనూ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆధిక్యం దక్కించుకోలేకపోయారు. ఈ గెలుపు రేవంత్‌రెడ్డి సర్కార్‌కు, కాంగ్రెస్ శ్రేణులకు ఎంతో ఉత్సాహానిచ్చింది. నవీన్ యాదవ్ విజయాన్ని ఈసీ అధికారికంగా ప్రకటించింది. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు 2023తో పోలిస్తే తక్కువ ఓట్లు సాధించారు. ముఖ్యంగా బీజేపీ డిపాజిట్ కోల్పోవడం గమనార్హం. పట్టణ ఓటర్లలో రెండు పార్టీల ప్రభావం తగ్గినట్లు ఈ ఫలితాలు సూచిస్తున్నాయి.

**వ్యూహాత్మకంగా వ్యవహరించిన సీఎం రేవంత్**

కాంగ్రెస్ విజయంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరించారు. అభ్యర్థి ఎంపిక నుంచి ప్రచారం వరకు దగ్గరుండి పర్యవేక్షించారు. మైనార్టీల్లో మరింత పట్టుకోసం పోలింగ్‌కు కొద్దిరోజుల ముందే

మిగతా 2లో

# ఎంఎంసీ అంటే ముస్లిం మావోయిస్టు కాంగ్రెస్


బీహార్ విజయంతో బెంగాల్‌కు లైన్ క్లియర్..

కాంగ్రెస్ ఎంఎంసీ పార్టీగా మారింది..

బీహార్‌లో జంగిల్‌రాజ్ ఎప్పటికీ తిరిగిరాదు

కాంగ్రెస్‌కు దేశం పట్ల సానుకూల దృక్పథం లేదు

భవిష్యత్తులో కాంగ్రెస్‌లో మరో పెద్ద చీలిక సంభవించే అవకాశం ఉంది



**నేషనల్ బ్యూరో, ప్రజాస్వరం :**

ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో బీహార్ విజయోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల తర్వాత అనేక రాష్ట్రాల్లో అద్భుత విజయాలు సాధించామని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ కొన్ని దశాబ్ధాలపాటు

మిగతా 2లో

## అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారు

జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారన్న టీపీసీసీ చీఫ్

పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితమన్న మహేశ్ కుమార్ గౌడ్

రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి చోటు లేదన్న మహేశ్ కుమార్ గౌడ్



02

## బీజేపీ రాష్ట్ర నాయకత్వాన్ని వెంటనే మార్చండి

కాంగ్రెస్ తమ అభ్యర్థిని గెలిపించుకోవడానికి కృషి చేసిందన్న రాజాసింగ్


బీజేపీ నేతలు మాత్రం తమ అభ్యర్థిని ఓడించేందుకు పనిచేశారని ఆరోపణ

ఈ ఓటమిపై బీజేపీ నాయకులు ఏం సమాధానం చెబుతారని ప్రశ్న

కాంగ్రెస్ నాయకులను చూసి బీజేపీ నాయకులు నేర్చుకోవాలని సూచన

కిషన్ రెడ్డి, సంజయ్, లక్ష్మణ్‌లు బీజేపీ భ్రష్టుపట్టిస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు

02



# ఓటమితో కుంగిపోం

మొదటిపేజీ తరువాయి

విషాదాలు ఎదుర్కొన్నప్పటికీ పార్టీ కోసమే పని చేశారని ప్రస్తావించడం ద్వారా, బీఆర్ఎస్‌లో నాయకత్వం ఎంత కట్టుబడి ఉందో ప్రజలకు తెలియజేసే ప్రయత్నం చేశారు. సోషల్ మీడియా సైన్యం పనిచేసిన తీరును కూడా ప్రత్యేకంగా ప్రశంసించడం, యువతలో పార్టీపై నిబద్ధతను పెంపొందించే ప్రయత్నంగా చెప్పాలి. కేటీఆర్ చేసిన మరో కీలక వ్యాఖ్య "గెలవాల్సింది పార్టీలు కాదు, ప్రజలు" అని కేసీఆర్ చెప్పే మాటను గుర్తు చేయడం. ఇది బీఆర్ఎస్ ప్రస్తుతం నడుస్తున్న రాజకీయ సందేశాన్ని మరోసారి బలపరిచే ప్రయత్నం. ప్రజా సమస్యలపై తమ పోరాటం ఆగదని ఆయన ప్రకటించడం, రాబోయే రోజుల్లో పార్టీ ఆగ్రెసివ్ ఆపోజిషన్ పాత్ర పోషిస్తుందనే సంకేతం. మొత్తానికి, జూబ్లీహిల్స్ ఓటమి బీఆర్ఎస్‌కు ఒక ఎదురుదెబ్బ అయినా, దాన్ని ఆత్మవిమర్శ, పునర్వ్యవస్థీకరణ అవకాశంగా మార్చుకునే ప్రయత్నంలో పార్టీ కనిపిస్తోంది. ఓటమి నుంచి తిరిగి లేచే రబ్బర్ బాల్ ఉదాహరణతో కేటీఆర్ ఇచ్చిన సందేశం, కార్యకర్తలకు మానసిక బలాన్ని ఇస్తోంది.




# బిహార్‌లో ఎన్డీయే సునామీ

మొదటిపేజీ తరువాయి

మహాగట్‌బంధన్ ఓటు షేర్ 37.3 శాతానికి (2020లో 40.1 శాతం) తగ్గింది. ముఖ్యమంత్రి నీతీష్ కుమార్ ఈ విజయాన్ని మహిళా సాధికారతకు ఆపాదించారు. మహిళలకు రూ.10,000 నగదు బదిలీ, లక్షపతి దీది యోజన, సైకిల్ పథకం వంటి కార్యక్రమాలు ప్రజల హృదయాల్లో చేరాయని ఆయన అన్నారు. "టైగర్ అబ్బి జిందా హై!" అంటూ నీతీష్ ఉత్సాహం వ్యక్తం చేశారు. మహిళల ఓటర్ టర్నౌట్ 71.6 శాతానికి చేరుకోవడం ఎన్డీఏకు కీలకమైంది. ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్ చేస్తూ, బీహార్ ప్రజలు వికాస్‌కు మరోసారి ముద్ర వేశారని, నీతీష్ నాయకత్వంలో బీహార్ మరింత ఎదుగుతుందని అన్నారు. మహాగట్‌బంధన్ పరాజయానికి తేజస్వి యాదవ్ ఆలస్య ప్రచారం, 'మై బహిన్ మాన్ యోజన' (రూ.30,000 వాగ్దానం) అమలు లేకపోవడం, అంతర్గత ఫ్రెండ్లీ ఫైట్స్ వల్ల ఓట్ల విభజన, లాలూ యాదవ్ 'జంగిల్ రాజ్' భూతం, ప్రశాంత్ కిషోర్ జన సురాజ్ పార్టీ (3.5 శాతం ఓట్లు) చీల్చడం ప్రధాన కారణాలుగా నిలిచాయి. తేజస్వి యాదవ్ ఓటమి ఒప్పుకుంటూ ప్రజల తీర్పును గౌరవిస్తామని, మళ్లీ పునరుద్ధరణ చేస్తామని ప్రకటించారు.

**మరోసారి నితీశ్ కుమార్ సీఎం...**

నితీశ్ కుమార్ మరోసారి ముఖ్యమంత్రిగా కొనసాగనున్నారు. బీజేపీ బిహార్‌లో తన ఆధిపత్యాన్ని బలపరుచుకుంది. ఈ ఫలితాలు 2029 లోక్‌సభ ఎన్నికలకు ఎన్డీఏకు బలమైన బేస్‌ను అందించాయి. ఆర్‌జేడీలో నాయకత్వ సంక్షోభం ఊపందుకోవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. బీహార్ రాజకీయాలు ఇక కులం, వెల్ఫేర్, మహిళా ఓటు సమీకరణ సూత్రంపై నడుస్తాయని ప్రొఫెసర్ రాజేష్ కుమార్ అన్నారు.



## బీజేపీ రాష్ట్ర నాయకత్వాన్ని
# వెంటనే మార్చండి

- కాంగ్రెస్ తమ అభ్యర్థిని గెలిపించుకోవడానికి కృషి చేసిందన్న రాజాసింగ్
- బీజేపీ నేతలు మాత్రం తమ అభ్యర్థిని ఓడించేందుకు పనిచేశారని ఆరోపణ
- ఈ ఓటమిపై బీజేపీ నాయకులు ఏం సమాధానం చెబుతారని ప్రశ్న
- కాంగ్రెస్ నాయకులను చూసి బీజేపీ నాయకులు నేర్చుకోవాలని సూచన
- కిషన్ రెడ్డి, సంజయ్, లక్ష్మణ్‌లు బీజేపీ భ్రష్టుపట్టిస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితంపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. ఫలితాల అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తమ అభ్యర్థిని గెలిపించుకునేందుకు కృషి చేస్తే, బీజేపీ నేతలు మాత్రం తమ అభ్యర్థిని ఓడించేందుకు పనిచేశారని సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ నాయకులంతా ఏకతాటిపైకి వచ్చి నవీన్ యాదవ్ గెలుపు కోసం తీవ్రంగా శ్రమించారని ఆయన అన్నారు. కానీ బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని ఓడించేందుకే కొందరు బీజేపీ నాయకులు పనిచేశారని ఆరోపించారు. అందుకే కనీసం డిపాజిట్ కూడా దక్కలేదని అన్నారు. దీనిపై బీజేపీ రాష్ట్ర నాయకులు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులను చూసి బీజేపీ నాయకులు చాలా నేర్చుకోవాలని సూచించారు. రాష్ట్ర బీజేపీ నేతలు ఇలాగే వ్యవహరిస్తే రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో భంగపాటు తప్పదని హెచ్చరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ ఓటమికి బాధ్యులెవరో చెప్పాలని డిమాండ్ చేశారు.బీజేపీని కిషన్ రెడ్డి, బండి సంజయ్, లక్ష్మణ్ పూర్తిగా భ్రష్టు పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. వీరి కారణంగా పార్టీ అధికారంలోకి రావడం లేదని, పైగా పార్టీ కోసం పనిచేసిన వారిని ఎదగనీయడం లేదని ఆరోపించారు. తాను ప్రత్యేకంగా ఎవరినీ లక్ష్యంగా చేసుకోవడం లేదని, కానీ పార్టీ పరిస్థితి చూసి బాధతో ఈ మాటలు మాట్లాడుతున్నానని అన్నారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జయకేతనం

మొదటిపేజీ తరువాయి

అజారుద్దీన్‌కు మంత్రి పదవి కట్టబెట్టారు. డివిజన్ల వారీగా మంత్రులకు బాధ్యతలు అప్పగించి సమన్వయం చేశారు. క్షేత్రస్థాయిలో నేతలు, కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసి శ్రేణుల్లో జోష్ నింపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లేలా సీఎం చర్యలు చేపట్టారు.

**ఓటములనే మెట్లుగా చేసుకుని..**

2009లో యూసుఫ్‌గూడ డివిజన్ ఎంఐఎం పార్టీ నుంచి కార్పొరేటర్‌గా నిలిచి తెదేపా అభ్యర్థి మురళీగౌడ్ చేతిలో ఓటమిపాలయ్యారు. 2014లో ఎంఐఎం తరఫున జూబ్లీహిల్స్ నియోజకవర్గం పోటీ చేసి 41,656 ఓట్లు(25.19%) సాధించి రెండో స్థానంలో నిలిచారు. 2015లో ఎంఐఎం అభ్యర్థిగా రహ్మత్‌నగర్ డివిజన్ నుంచి కార్పొరేటర్ పోటీచేసి ఓడిపోయారు. 2018లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి 18,817 ఓట్లు సాధించారు. 2023 నవంబరు 15న అప్పటి పీసీసీ అధ్యక్షుడైన రేవంత్‌రెడ్డి సమక్షంలో నవీన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.



**నవీన్ యాదవ్ వివరాలు...**

పేరు: వల్లాల నవీన్ యాదవ్
తండ్రి: వి. చిన్నశ్రీశైలంయాదవ్
పుట్టిన తేదీ: 17-11-1983
విద్య: బీ.ఆర్క్
వృత్తి: ఆర్కిటెక్ట్, స్థిరాస్తి వ్యాపారం
స్వస్థలం: యూసుఫ్‌గూడ, హైదరాబాద్
సేవా కార్యక్రమాలు: నవ యువ ఫౌండేషన్ పేరిట పలు సేవా కార్యక్రమాలు

## బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని
# ప్రజలు తిరస్కరించారు

మొదటిపేజీ తరువాయి

అని అన్నారు. దశాబ్దకాలం పాటు ఏ పని చేయని బీఆర్ఎస్ ఎంత తప్పుడు ప్రచారం చేసినా, జూబ్లీహిల్స్ ఓటర్లు విశ్వసించలేదని ఆమె వ్యాఖ్యానించారు.

ప్రజలతో పాటు మంత్రివర్గం, కార్యకర్తలు పటిష్ఠంగా నిలిచినందునే ఈ విజయఫలితం సాధ్యమైందని సీతక్క తెలిపింది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ పూర్తిగా లోకల్, బీసీ సమాజానికి చెందిన, అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి కావడం ప్రజల నమ్మకాన్ని గెలుచుకుందన్నారు. బీఆర్ఎస్ సెంటిమెంట్‌పై ఆడినా, మాగంటి గోపీనాథ్ కుటుంబాన్ని ముందుకు తీసుకొచ్చినా, ఓటర్లు ప్రభావితం కాలేదని ఆమె చెప్పుకొచ్చారు.

గతంలో పీజేఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తు పెట్టుకున్నారని, కేటీఆర్ చేసిన బుల్డోజర్ ఆరోపణలను కూడా ప్రజలు నమ్మలేదని సీతక్క స్పష్టం చేశారు. నగరం మునిగిపోకుండా హైడ్రా వ్యవస్థను ఏర్పాటు చేయడం ప్రజల ప్రయోజనాల కోసమేనని తెలిపారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించిన సీతక్క.. డ్రగ్స్, క్లబ్‌లు,



పబ్‌ల సంస్కృతిని కేటీఆర్ ప్రోత్సహించాడని ఆరోపించారు.వీటికి పూర్తిగా తెరపడుతుందన్న సంకల్పంతోనే సీఎం రేవంత్ పనిచేస్తున్నారని, అందుకే ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని ఆమె పేర్కొన్నారు. సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ, అభివృద్ధి పథకాలే కాంగ్రెస్ విజయం వెనక ఉన్న ప్రధాన కారణాలని సీతక్క పేర్కొన్నారు. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని మంత్రి వ్యాఖ్యానించారు.

# ఎంఎంసీ అంటే ముస్లిం మావోయిస్టు కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి

దేశాన్ని పాలించిందని, కానీ ప్రజలకు ఆ పార్టీమీద క్రమంగా విశ్వాసం సన్నగిల్లుతోందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చాలా రాష్ట్రాల్లో తుడిచిపెట్టుకుపోయిందని, ఇప్పుడున్న కాంగ్రెస్ MMCగా మారింది. MMC అంటే ముస్లిం మావోవాది కాంగ్రెస్ అని ప్రధాని అన్నారు.

ప్రధాని మాట్లాడుతూ.. బీహార్‌లో జంగిల్‌రాజ్ అన్నప్పుడల్లా ఆర్జేడీ నుంచి ఎలాంటి వ్యతిరేకతా లేదని అన్నారు. బీహార్‌లో ఆ జంగిల్‌రాజ్ ఎప్పటికీ తిరిగిరాదని ప్రధాని స్పష్టం చేశారు. బీహార్ ప్రజలు వికసిత్ భారత్‌కు ఓటేశారని, బీహార్‌లో ఎన్డీఏ అతిపెద్ద విజయం సాధించిందని చెప్పారు. రికార్డుస్థాయిలో ఓటింగ్‌లో పాల్గొని ఎన్డీఏకు అద్భుత విజయం అందించిన ఓటర్లకు ప్రధాని మోడీ ధన్యవాదాలు తెలిపారు. జంగిల్‌రాజ్‌లో ఏం జరిగిందో అందరికీ తెలుసని అన్నారు. జంగిల్‌రాజ్‌లో దోపిడీ, అక్రమాలు, హింస ప్రజలకు అనుభవమే అని అన్నారు. ఈ విజయంతో ఎన్నికల సంఘంపై ప్రజలకు విశ్వాసం పెరిగిందని చెప్పారు. ఒకప్పుడు బీహార్‌లో మావోయిస్టుల ప్రభావం ఎక్కువగా ఉండేదని, అరాచక శక్తుల కారణంగా ఎన్నికలు మధ్యాహ్నం 3 గంటలకే ముగిసిపోయేవి అన్నారు. కానీ ఇప్పుడు ప్రజలంతా స్వేచ్ఛగా, ధైర్యంగా వచ్చి రికార్డు స్థాయిలో ఓటింగ్‌లో పాల్గొన్నారని వెల్లడించారు. జంగిల్‌రాజ్ పోవడంతోనే ఇది సాధ్యమైందని ప్రధాని స్పష్టం చేశారు.

సమీప భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీలో మరో పెద్ద చీలిక ఏర్పడుతుందని ప్రధాని మోడీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అందరినీ ముంచివేస్తోందని దాని మిత్రదేశాలు కూడా ఇప్పుడు గ్రహించాయని చెప్పారు. 2024 ఎన్నికల తర్వాత ఆరు రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగాయని, కానీ కాంగ్రెస్ పార్టీ 100 సీట్ల మార్కును కూడా దాటలేదని అన్నారు. ఈ రోజు ఒకే ఎన్నికల్లో ఎన్నికైన ఎమ్మెల్యేల సంఖ్య గత ఆరు ఎన్నికలలో కాంగ్రెస్ గెలిచిన దానికంటే ఎక్కువగా ఉందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ రాజకీయాలకు పునాది ప్రతిపక్షమేనని ఆయన అన్నారు. పార్లమెంటు సమయాన్ని వృధా చేయడం, EVMలను ప్రశ్నించడం, ఎన్నికల కమిషన్‌ను దుర్వినియోగం చేయడం, ఓటు దొంగతనం ఆరోపణలు చేయడం, కులం, మతం ఆధారంగా దేశాన్ని విభజించడం, శత్రువులను ప్రోత్సహించడం... కాంగ్రెస్‌కు దేశం పట్ల సానుకూల దృక్పథం లేదని విమర్శించారు. ఈరోజు ఉన్న కాంగ్రెస్ ముస్లిం లీగ్ మావోయిస్టు కాంగ్రెస్ లేదా MMCగా మారిందని తీవ్ర స్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మొత్తం ఎజెండా దీనిపైనే ఆధారపడి ఉందని, అందుకే కాంగ్రెస్‌లో ఇప్పుడు ఒక ప్రత్యేక వర్గం ఉద్భవిస్తున్నదని అన్నారు. ఈ వర్గం ప్రతికూల రాజకీయాలతో అసౌకర్యంగా ఉందని ప్రధాని అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్‌లో మరో పెద్ద చీలిక సంభవించే అవకాశం ఉందని ప్రధాని పేర్కొన్నారు. కాంగ్రెస్ అందరినీ కలిపి ముంచివేస్తోందని ఆ పార్టీ మిత్రపక్షాలు కూడా అర్థం చేసుకోవడం ప్రారంభించాయని ప్రధాని అన్నారు. అందుకే బీహార్ ఎన్నికల సమయంలో తాను వారితో చెప్పానని, చెరువులో స్నానం చేయడం ద్వారా, వారు తమను తాము ముంచి, బీహార్ ఎన్నికల్లో ఇతరులను ముంచివేయడం సాధన చేస్తున్నారని ప్రధాని అన్నారు.



# అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారు

- జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారన్న టీపీసీసీ చీఫ్
- పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితమన్న మహేశ్ కుమార్ గౌడ్
- రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి చోటు లేదన్న మహేశ్ కుమార్ గౌడ్

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

జూబ్లీహిల్స్ తీర్పుతో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి సెలవు ప్రకటించారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారని




అన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితమని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి చోటులేదని మరోసారి రుజువైందని అన్నారు. రానున్న రోజుల్లోనూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాపాలన కొనసాగుతుందని అన్నారు. నవీన్ యాదవ్‌ను గెలిపించిన ఘనత ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రతి కాంగ్రెస్ కార్యకర్తది అని అన్నారు.

# రెండేండ్ల పాలనకు ప్రజాతీర్పు

- కేటీఆర్ అహంకారం తగ్గించుకోవాలి
- ప్రజల మద్దతు మాకు ఉంది
- ఫేక్ సర్వేలు, ప్రచారాలు ఆపాలి
- హైదరాబాద్ నుంచి ఎంతో ఆదాయం వస్తోంది
- ఈ నగరాన్ని మరింత బాగా తీర్చిదిద్దుతాం
- జూబ్లీహిల్స్ ఫలితాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రజాస్వరం :

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు వచ్చిన విజయం పార్టీకి పెద్ద ఊపిరి ఇచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఫలితాన్ని ప్రభుత్వంపై ప్రజలు వ్యక్తం చేసిన విశ్వాసంగా పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో ఆశించిన ఫలితాలు రాకపోయినా, గత రెండు సంవత్సరాల పాలనను ప్రజలు విశ్లేషించి కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చారన్నారు. 2023లో 39 శాతం, తరువాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 42 శాతం, ఇప్పుడు జూబ్లీహిల్స్‌లో 51 శాతం ఓట్లు రావడం ప్రభుత్వానికి లభిస్తున్న పెరుగుతున్న ఆదరణను చూపిస్తున్నదని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ రాష్ట్ర ఆదాయం కోసం ఎంత ముఖ్యమో రేవంత్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్రానికి వచ్చే ఆదాయంలో 65 శాతం వరకూ హైదరాబాదుపైనే ఆధారపడి ఉంటుందని, అందుకే నగరాన్ని సమస్యల రహితంగా తీర్చిదిద్దే పనిలో ప్రభుత్వం దృష్టి పెట్టిందని చెప్పారు. అయితే మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన వంటి కీలక ప్రాజెక్టులకు కేంద్రం అడ్డంకులు సృష్టిస్తోందని ఆయన ఆరోపించారు. కిషన్‌రెడ్డి నియోజకవర్గంలోనే బీజేపీ ఓట్లు భారీగా తగ్గాయన్న అంశాన్ని ప్రస్తావిస్తూ, ప్రజలు కేంద్రం వైఖరిని గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై మాట్లాడిన సీఎం, కేటీఆర్ ఇంకా అహంకారం, అసూయతోనే రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. పదవులు శాశ్వతం కావని, ఫేక్ సర్వేలు, ఫేక్ వార్తలతో భ్రమలో ఉండకూడదని సూచించారు. జూబ్లీహిల్స్ విజయంలో ఎంఐఎం మద్దతు కూడా కీలకమైందని, మిమ్మల్ని మద్దతిస్తున్నందుకు అసదుద్దీన్ ఒవైసీకి ధన్యవాదాలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలపై ఈనెల 17న కేబినెట్ సమావేశంలో చర్చించనున్నట్లు వెల్లడించారు. కేసీఆర్ ప్రస్తుతం క్రియాశీల రాజకీయాల్లో లేరని, ఆయన ఆరోగ్యం కూడా సహకరించడం లేదని రేవంత్ చెప్పారు. వచ్చే పదేళ్ల పాటు కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఉప ఎన్నిక ఫలితం హైదరాబాద్‌లో రాజకీయ సమీకరణలను మార్చే సూచనగా కనిపిస్తోందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.





# యువతరం ద్వారానే నవ సమాజ నిర్మాణం

- **యువతకు పటేల్ ఆదర్శం**
- **భారత దేశ ఉక్కు మనిషి పటేల్ కృషితో సమైక్య భారతం**
- **ఎంపీ రఘునందన్ రావు**

**మెదక్, నవంబర్ 14 (ప్రజా స్వరం) :**

శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మెదక్ లో జిల్లా యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జన్మదిన పురస్కరించుకొని రాష్ట్రీయ ఏకతా దివస్ వేడుకలను నిర్వహించడము జరిగింది. భారత్ మాతాకి జై అంటూ మెదక్ పట్టణ పుర వీధులు మార్మోగాయి. ర్యాలీ జూనియర్ కళాశాల నుంచి ప్రారంభమై రాందాస్ చౌరస్తాలో ముగిసింది.విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. రాష్ట్రీయ ఏక్తా దివస్ లో భాగంగా విద్యార్థులతో దేశములో జాతీయ సమైక్యతను పెంపొందించడంలో తాము భాగస్వాములము అవుతామని ఏకతా ప్రతిజ్ఞను చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్రము తర్వాత 565 సంస్థానాలను భారత సమైక్యలో విలీనం చేసిన సమైక్యతవాది, మానవతావాది అని తెలిపారు. పటేల్ భారత దేశ ఉక్కు మనిషిగా భావించబడి, అనేక పదవులను అధిష్టించి, హైదరాబాద్ సంస్థానాన్ని కూడా భారత సమాఖ్యలో విలీనం చేసిన ఘనత అతనిదని, నేటి యువత సర్దార్ పటేల్ ఆదర్శాలతో ముందుకు సాగి జాతి నిర్మాణములో భాగస్వాములు కావాలని, జాతీయ సమైక్యతో పాటు అంతర్జాతీయ సమైక్యత భాగంలో భారతీయ యువత ముందు ఉండాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్రం వచ్చిన సందర్భంలో దేశవ్యాప్తంగా ఉన్న సంస్థానాలు భారత యూనియన్ లో కలిసేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చేశారన్నారు. ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగాలతో పోరాడి సాధించుకున్న ప్రజాస్వామ్య భారత దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. విద్యార్థులు మన దేశ గొప్పతనాన్ని తెలుసుకొని తమ భావి జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకొని, దేశ సమగ్రతను కాపాడేందుకు సామాజిక స్పృహను అలవర్చుకోవాలన్నారు. ఆ మహనీయుని కృషి ఫలితంగానే నేడు మన దేశాన్ని ఒకే చిత్రపటంలో చూస్తున్నామని తెలిపారు. జాతీయ ఐక్యత దినోత్సవ స్ఫూర్తితో ప్రతి విద్యార్థి దేశ ప్రగతికి కృషి చేయాలని సూచించారు. ఉమ్మడి మెదక్ జిల్లా యువజన క్రీడలు నిర్వహణ అధికార రంజిత్ రెడ్డి, డిఐఎస్ఓ రమేష్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.













# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

- **మెదక్ ఎంపీ రఘునందన్ రావు**


**మెదక్, నవంబర్ 14 (ప్రజా స్వరం) :**

58వ జాతీయ గ్రంథాలయాలను పురస్కరించుకుని శుక్రవారం మెదక్ జిల్లా గ్రంథాలయంలో వారోత్సవాలకు ముఖ్య అతిథిగా మెదక్ ఎంపీ రఘునాథరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ తను 5 లక్షల విలువగల పుస్తకాలు అందించడానికి సిద్ధంగా ఉన్నానని, దీనికి ప్రణాళిక చేయాలని గ్రంథాలయ కార్యదర్శికి సూచించారు. మెదక్ గ్రంథాలయాన్ని రాష్ట్రంలో ఆదర్శ గ్రంథాలయంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. గ్రంథాలయాల విజ్ఞాన భాండాగారాలని, గ్రంథాలయాలు ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ గ్రంథాలయంలో చాలామంది విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలిచినందుకు వారికి అభినందనలు తెలుపుతున్న అన్నారు. విద్యార్థులు తమ చదువుల్లో, పోటీ పరీక్షల్లో మాత్రమేకాదు, వ్యక్తిత్వ వికాసంలో కూడా గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా గ్రంథాలయాల చైర్మన్ సుహాసిని రెడ్డి మాట్లాడుతూ పుస్తకాలు, నూతన విషయాలు,వివిధ సమాచార వనరులు, ప్రయోగనలపై అవగాహన పెంచడానికి గ్రంథాలయాలు కీలక మాధ్యమంగా నిలుస్తున్నాయన్నారు. కలెక్టర్



రాహుల్ రాజ్ మాట్లాడుతూ గ్రంథాలయాలు నాలెడ్జ్ హబ్‌గా పనిచేస్తాయనీ,అన్ని వయస్సుల వారికి పుస్తకాలు, పత్రికలు, నిఘంటువులు, ఉపయోగపడుతాయన్నారు. పరిశోధనలకు, ఉపాధ్యాయుల్లో, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు అవసరమైన వనరులను స్థానికంగా అందిస్తున్నాయన్నారు. డిజిటల్ లైబ్రరీల ద్వారా నూతన సాంకేతిక పరిజ్ఞానం, ఆన్‌లైన్ సమాచారాన్ని సురక్షితంగా పొందగలుగుతారనీ, చదవడం, అభ్యాసం, సమాచారాన్ని పొందడం ద్వారా వ్యక్తిగత అభివృద్ధి సుసాధ్యం అవుతుందనీ పాఠకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి వంశీకృష్ణ, పాఠకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.





# ఘనంగా జవహర్ లాల్ జయంతి వేడుకలు

**చిన్న శంకరంపేట, నవంబర్ 14 (ప్రజాస్వరం ) :**

చిన్న శంకరంపేట మండల కేంద్రంలో మాజీ ప్రధాని పండిత్ జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, మాజీ సర్పంచులు శ్రీమాన్ రెడ్డి రాజిరెడ్డి తో పాటు పలువురు నాయకులు సాయి విద్యాలయం ఉపాధ్యాయ బృందం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, సాయి విద్యాలయం విద్యార్థులు గ్రామంలో పురవీధుల గుండా శాంతి ర్యాలీ నిర్వహించారు, విద్యార్థులతో ర్యాలీలో పాల్గొన్న రాజిరెడ్డి విద్యార్థులకు చాక్లెట్లు బిస్కెట్లు పంపిణీ చేశారు, అనంతరం మాజీ సర్పంచ్ రాజిరెడ్డి మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం పంచవర్ష ప్రణాళికను సృష్టించి అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా ముందుకు వెళ్లిన మహా గొప్ప వ్యక్తి జవహర్లాల్ నెహ్రూ అని ఆయన కొనియాడారు, దేశాన్ని బ్రిటిష్ లు పూర్తిగా దోచుకుపోయారని జవహర్లాల్ నెహ్రూ ప్రధాని అయ్యాక భారతదేశ అభివృద్ధి కోసం ప్రాజెక్టులు ఏ విధంగా నిర్మాణం చేయాలి పాడిపంటలు ఏ విధంగా అభివృద్ధి చెందాలి, ఉద్యోగ కల్పన ఏ విధంగా చేయాలి, విదేశీ సంబంధలను ఏ విధంగా మెరుగుపరుచుకోవాలని ఆలోచనతో ఆయన దేశ అభివృద్ధికి బాటలు వేశారని వారన్నారు ఈ కార్యక్రమంలో శ్రీమాన్ రెడ్డి, రాజిరెడ్డి, సాయి విద్యాలయం కరస్పాండెంట్ మల్లికార్జున్, ఎరుగంటి కిష్టయ్య,జీవన్, ఏదుల్మియా, వెంకటేష్, కుమార్ పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి లక్ష్యంతో చదవాలి



**మిరుదొడ్డి, నవంబర్ 14 (ప్రజాస్వరం) :**

ప్రతి విద్యార్థి లక్ష్యంతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని మిరుదొడ్డి మాజీ వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు అన్నారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం అల్వాల ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు క్రీడా, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. మెరుగైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తన సొంత డబ్బులతో బహుమతులు అందజేయడం సంతోషంగా ఉందని పోలీస్ రాజులు, మాజీ ఉప సర్పంచ్ దిలీప్ రెడ్డి అన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థుల చేసిన డాన్సులు అందరినీ ఆకట్టుకున్నాయి.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం

- **దౌల్తాబాద్‌లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు**

**దౌల్తాబాద్, నవంబర్ 14(ప్రజా స్వరం ):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయం నేపథ్యంలో దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. స్థానిక శివాజీ చౌరస్తాలో నాయకులు పరస్పరం మిఠాయిలు పంచుకుని, టపాకాయలు కాలుస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.మండల అధ్యక్షుడు పడాల రాములు మాట్లాడుతూ ముందుగా జూబ్లీహిల్స్ ప్రజలకు కృతజ్ఞతలు




తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా మరోసారి ఎగరవేసిన విజయం కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు. ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండారు లాలు, సీనియర్ నాయకులు కర్నాల శ్రీనివాస రావు,టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి,రైతన్న,మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్, భద్రయ్య,ఆది బాలకృష్ణ,దుద్దేడ స్వామి, బాల శేఖర్ రెడ్డి,శ్రీనివాస్,సాయిలు, తలారి నర్సింలు,శ్రీనివాస్,బండి కృష్ణ ఆత్మ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎంజేపీ గురుకులంలో ఘనంగా బాలల దినోత్సవం



**పటాన్‌చెరు, నవంబర్ 14 ప్రజా స్వరం :**

పటాన్ చెరు చిన్న కంజర్ల ఉన్న బీసీ గురుకుల మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల ఐనోల్ అల్లాదుర్గ్ ప్రిన్సిపాల్ స్రవంతి ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. భారతదేశ మొదటి ప్రధానమంత్రి స్వర్గీయ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. విద్యార్థుల ఉపన్యాస పోటీలు, పాటల పోటీలు, వ్యాసరచన నిర్వహించడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులకు గురుకుల ప్రిన్సిపాల్ స్రవంతి, చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు

**దుబ్బాక , నవంబర్ 14 (ప్రజాస్వరం) :**

సిద్దిపేట్ జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో మాజీ ప్రధానమంత్రి పండిత్ జవహర్ లాల్ నెహ్రూ 136 జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ మాట్లాడుతూ దేశ స్వతంత్ర కోసం వారు చేసిన పోరాటం చిరస్మరణీయమని తెలిపారు. దేశ అభివృద్ధి కోసం వారు తీసుకొచ్చిన విధానాలు చిరస్థాయిగా ఉంటాయని తెలిపారు.కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గుండా శంకర్, మాజీ సర్పంచ్ పెరిక మధు, మాజీ ఎంపిటిసి పాతూరి శ్రీనివాస్ గౌడ్, కూడా వెల్లి దేవస్థానం డైరెక్టర్లు వెలుపుల యాదగిరి ముదిరాజ్, కడవెరుగు నాగరాజు, ఆత్మ కమిటీ డైరెక్టర్ షేర్ పల్లి స్వామి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, మండల యూత్ అధ్యక్షులు అబ్బుల లోకేష్ గౌడ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు కమటం మల్లేశం, ఉపాధ్యక్షులు పల్లె అనిల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, బాల్తే వెంకటేశం, బొమ్మెర శ్రీధర్, ఉత్తం నరేష్, జీడిపల్లి రమేష్, బోయిని పరశురాములు, మారి దుబ్బరాజు, తిప్పనబోయిన స్వామి, తిప్పనబోయిన పున్నవ్వ తిప్పనబోయిన విజయ, పల్లె దేవానంద్ పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు.

# అడ్డదిడ్డంగా పార్కింగ్...

**మాసాయిపేట, నవంబర్ 15 (ప్రజాస్వరం) :**

మండలంలో వాహనాలు అడ్డదిడ్డంగా పార్కు చేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఓ వైపు దాబా హోటల్.. మరోవైపు ఫీడ్ కంపెనీ సంబంధించిన వాహనాలు జాతీయ రహదారిపైనే పార్కు చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. రోడ్డుపై అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, హైవే అధికారులు కానీ, పోలీసులు కానీ పట్టించుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు



# చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా

**రామాయంపేట, ( ప్రజా స్వరం) :**

విద్యార్థులు వ్యాపారస్తులుగా మారారు, తమ స్వహస్తాలతో సాంప్రదాయ వంటకాలు తయారు చేసి ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించి వ్యాపారం చేశారు. మెదక్ జిల్లాలో చిల్డ్రన్స్ డే సందర్భంగా ఆదర్శ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారతదేశంలో సంస్కృతి సాంప్రదాయాలు తెలియజేసే విధంగా విద్యార్థులు దుస్తులు




ధరించి. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థులు స్వతగా పలు వస్తువులను తయారు చేసి పాఠశాల ఆవరణలో ఫెస్టివల్ నిర్వహించారు. సాంప్రదాయ వంటకాలు తయారుచేసి విద్యార్థులకు విక్రయించారు. చదువుతోపాటు వ్యాపారంలో రాణించాలని ఈ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు అధ్యాపకులు తెలిపారు.

# హామీలు ఇచ్చి గాలికి వదిలేశారు

- **మెదక్ ప్రజలను మోసం చేసి ప్రజల పరిస్థితే దారుణం మారింది**
- **తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత**



**మెదక్, నవంబర్ 14 (ప్రజా స్వరం) :**

మెదక్ జిల్లా లో శుక్రవారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మొదట పాపన్నపేట మండలం నాగసన్ పల్లి లోని ఏడుపాయల అమ్మవారిని దర్శించుకున్న ఆమె మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తా లో శివాజీ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం పట్టణంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సీఎస్ఐ చర్చిని సందర్శించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జాగృతి జనంబాట కార్యక్రమంలో తెలంగాణలోని ప్రతీ జిల్లాలో పర్యటిస్తూ వస్తున్నామని అందులో భాగంగా మెదక్ జిల్లాకు రావడం జరిగిందన్నారు. ఈ జిల్లాలో రెండు రోజులు ఉండి జిల్లాలోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళే ప్రయత్నం చేస్తున్నామన్నారు. మెతుకు జిల్లాలో మెతుకు లేనప్పుడు అన్నం పెట్టిన పుణ్య స్థలం, ఆసియాలోనే అతి పెద్దదైన చర్చికి ప్రభుత్వం అనేక హామీలిచ్చింది కానీ అందులో ఒక్క రూపాయి నిధులు కూడా మంజూరు కాలేదని తన దృష్టికి వచ్చిందన్నారు. మెదక్ జిల్లా అంటే ఉద్యమాల ఖిల్లా అని, కానీ ఇక్కడి ప్రజల పరిస్థితే దారుణంగా ఉందన్నారు. దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. దానికోసం తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## అంబరాన్నంటిన కాంగ్రెస్ సంబురాలు

**నార్సింగి, నవంబర్ 14 (ప్రజా స్వరం) :**

జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24,711 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందిన సందర్భంగా మండల కేంద్రంలో శుక్రవారం ఎస్.బీ.ఐ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తల సంబురాలు అంబరాన్ని అంటాయి. కాంగ్రెస్ నాయకులు యెన్నం రాజేందర్ రెడ్డి, బక్కన్నగారి సంపత్ రెడ్డిల ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం పట్టణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ కు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉపఎన్నిక విజయం కాంగ్రెస్ బిజెపి లకు చెంపపెట్టు లాంటిదని, కథ పది సంవత్సరాల్లో జరగని అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోచేసి చూపిందని, రేవంత్ రెడ్డి ఇస్తున్న సంక్షేమ ఫలాలు ప్రతి పేదవాడి చెంతకు చేరేలాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ తెచ్చిన 6 గ్యారంటీలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఇదేవిధంగా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సేవా దళ్ రాష్ట్ర కార్యదర్శి ఈరప్ప యాదగిరి యాదవ్, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, మండల ఫిషర్మెన్ అధ్యక్షుడు గుర్రాల సుధాకర్, ఇందిరమ్మ కమిటి సభ్యులు అంచనూరి రాజేష్, ప్రభాకర్, స్వామి, చందూ యాదవ్, జహీర్, ఆటో జానీ తదితరులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా ఇసుక అక్రమ వ్యాపారం





**నార్సింగి, నవంబర్ 14 (ప్రజా స్వరం) :**

నార్సింగి మండలంలో ఇసుక దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. ఇసుక మాఫియా ఇష్టా రీతిన రెచ్చిపోతున్నా, చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తూ కూర్చుంటున్నారు. 100 నెంబర్ కు రైతులు ఫోన్ చేసి సమాచారం అందిస్తున్నా చర్యలు మాత్రం శూన్యం. ఇక వివరాలలోకి వెళితే పట్టణానికి చెందిన ఓ ఇసుక వ్యాపారి ఒకతను గత కొంత కాలంగా అవకాశం దొరికినప్పుడల్లా మండలం లోని వాగుల నుంచి ట్రాక్టర్ తో ఇసుకను అక్రమంగా తరలించి నార్సింగి శివారులో దాదాపు 15 ట్రాక్టర్ల ఇసుకను డంప్ చేసి పెట్టాడు. ఇక అక్కడి నుంచి వచ్చిన బేరాన్ని బట్టి సరఫరా చేస్తూ అక్రమంగా జేబులు నింపు కుంటున్నాడు. అధికారుల నిఘా కొరవడటంతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ, అందిన కాడికి దోచుకుంటూ పబ్బం గడుపుతున్నాడు. ఇదిలా ఉండగా గురువారం పరిసర రైతులు 100 నెంబరు కు ఫోన్ లో పోలీస్ కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించారు. అక్కడి అధికారులు స్థానిక పోలీసులకు సమాచారం అందివ్వగా పోలీసులు వెళ్లి తనిఖీలు చేసి వట్టి చేతులతో వచ్చారు. పోలీసులు అక్కడి నుంచి తిరిగి వెళ్లిన తర్వాత ఇసుక వ్యాపారి మళ్ళీ ఇసుక తరలిస్తుండగా రైతులు అడ్డుకోవడానికి ప్రయత్నించారు. అందుకు ఆ వ్యాపారి ఇవ్వాల్సిన వారికి నేను మామూళ్లు ఇచ్చుకుంటున్నాను, నన్ను ఎవ్వరు ఆపలేరు అంటూ రెచ్చి పోయాడు. శుక్రవారం ఉదయం కొందరు మళ్ళీ ఇసుక విషయమై సమాచారం అందించగా పోలీసులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా దాడులు చేయగా దాదాపు 15 ట్రాక్టర్ల ఇసుక లభ్యమవ్వగా దానిని అధికారులు సీజ్ చేశారు. ఇసుక విషయమై ప్రజలకు మళ్ళీ మళ్ళీ ఫిర్యాదు చేయాల్సి రావడాన్ని బట్టి చూస్తే అధికారులకు అందాల్సిన మామూళ్లు బాగానే అందుతున్నట్టుగా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# విద్యకు పేదరికం ఎప్పుడూ అడ్డంకి కాదు





- **సూరంపల్లిలో చిన్నారుల విద్యాభివృద్ధికి కొత్త అధ్యాయం**
- **పూర్వ ప్రాథమిక తరగతి గదిని ప్రారంభించిన ఎంఈఓ గజ్జెల కనకరాజు**

**దౌల్తాబాద్ నవంబర్ 14( ప్రజాస్వరం ) :**

బాలల దినోత్సవం సందర్భంగా దౌల్తాబాద్ మండలం సూరంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యాభ్యాసం కోసం ప్రత్యేకంగా నిర్మించిన ఆధునిక తరగతి గదిని మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. చిన్నారుల విద్య కోసం ప్రత్యేక వాతావరణాన్ని సృష్టించడం పాఠశాల అభివృద్ధిలో ఒక మైలురాయి అనే చెప్పాలి. మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు మాట్లాడుతూ "చిన్నారులకు పాఠశాల పట్ల ఆకర్షణ, చదువు పట్ల ఆసక్తి పెరగడానికి ఆసక్తిదాయకమైన, రంగురంగుల, సౌకర్యవంతమైన తరగతి గదులు ఎంతో అవసరం. ఈ తరగతి గది ఏర్పాటు ద్వారా చిన్నారులు ఆహ్లాదకరంగా నేర్చుకునే అవకాశాలు మరింత మెరుగుపడతాయి. బాలల దినోత్సవం రోజున ఈ తరగతి గది ప్రారంభించడం ఎంతో సంతోషకరమైన విషయం" అని పేర్కొన్నారు. అలాగే పిల్లల ప్రాథమిక విద్య బలపడితే వారి భవిష్యత్తు మరింత ప్రకాశవంతమవుతుందని, తల్లిదండ్రులు కూడా పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. "ఒక పాఠశాల అభివృద్ధి అంటే అది కేవలం ఉపాధ్యాయులు మాత్రమే కాదు.. తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, స్థానిక సమాజం కలిసి ముందుకు సాగితేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది" అని ఆయన స్పష్టం చేశారు. కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు చామకూర అనిల్ కుమార్ మాట్లాడుతూ "విద్యకు పేదరికం ఎప్పుడూ అడ్డంకి కాదు. చిన్నారులు కష్టపడి చదివితే ఎవరైనా ఉన్నత స్థానాలను అధిరోహించగలరు. పిల్లల విద్యలో పెట్టే ప్రతి చిన్న పెట్టుబడి వారి భవిష్యత్తుకు గొప్ప పునాది అవుతుంది. పూర్వ ప్రాథమిక విద్యను అందంగా తీర్చిదిద్దిన ఈ తరగతి గది పాఠశాల యొక్క అభ్యున్నతికి ఒక చక్కటి ప్రమాణం" అని అభిప్రాయపడ్డారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు పాటలు, చిన్న చిన్న సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించడంతో పాఠశాల ఆవరణ సందడి వాతావరణాన్ని సంతరించుకుంది. చిన్నారుల నవ్వులు, ఆనంద కిలకిలారావాలు పాఠశాల నిండా మార్మోగాయి. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మాజీ ఎంపీటీసీ సత్యం మాట్లాడుతూ "తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధిలో ముందుండాలి. పిల్లల కోసం ఇలాంటి సదుపాయాలు తీసుకొచ్చిన ఉపాధ్యాయులకు అభినందనలు" అని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, ఉపాధ్యాయులు భాను ప్రకాష్, కరుణ, శివకుమార్, దొమ్మాట ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, గాజులపల్లి ప్రధాన ఉపాధ్యాయులు త్యాగరాజు తదితరులు కార్యక్రమంలో పాల్గొని పిల్లలను ఆశీర్వదించారు. సంపూర్ణ గ్రామం కలిసికట్టుగా పిల్లల విద్యాభివృద్ధికి ముందుకు రావడానికి ఈ కార్యక్రమం ఒక మంచి ప్రేరణగా నిలిచింది. పూర్వ ప్రాథమిక తరగతి గది ప్రారంభం సూరంపల్లి పాఠశాల అభివృద్ధికి కొత్త వెలుగులు నింపింది అనే చెప్పాలి.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు పట్టం



**దుబ్బాక , నవంబర్ 14 (ప్రజాస్వరం) :**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టి బీసీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు ఘన విజయం దక్కడం ప్రజల్లో కాంగ్రెస్‌పై ఉన్న విశ్వాసాన్ని మరోసారి చాటిందని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ అన్నారు.సిద్దిపేట్ జిల్లా అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో నవీన్ యాదవ్ విజయాన్ని నాయకులు, కార్యకర్తలతో కలిసి టపాసులు పేల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ అభ్యర్థులను ప్రకటించే వరకు ముందంజలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ తరువాత కాంగ్రెస్ పార్టీ బీసీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు టికెట్ ప్రకటించిన తరువాత వెనుకబడిందని తెలిపారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీ చూపిన చిత్తశుద్ధికి ప్రజలు స్పందించి,ఆదరించి బీసీ వాదాన్ని బలపరిచారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ పోలింగ్ ముందు వరకూ మేమే గెలుస్తున్నాం అని చెప్పి, పోలింగ్ ముగిసిన వెంటనే కాంగ్రెస్‌పై ఆరోపణలు చేయడం వారి ఓటమిని ముందుగానే అంగీకరించినట్టే అయిందని తెలిపారు. సోషల్ మీడియాలో చేసిన అసత్య ప్రచారాలు ప్రజలను మభ్యపెట్టలేకపోయాయి" అని పేర్కొన్నారు.ప్రజలు అభివృద్ధి, ప్రజా పాలన పట్ల నిబద్ధత చూపుతున్న కాంగ్రెస్‌ను నమ్మారనీ, అందుకే విజయం ఖరారైందని పాతూరి వెంకటస్వామి గౌడ్, ఏలూరి కమలాకర్ అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గుండా శంకర్, మాజీ సర్పంచ్ పెరిక మధు, మాజీ ఎంపిటిసి పాతూరి శ్రీనివాస్ గౌడ్, కూడా వెల్లి దేవస్థానం డైరెక్టర్లు వెలుపుల యాదగిరి ముదిరాజ్, కడ వెరుగు నాగరాజు, ఆత్మ కమిటీ డైరెక్టర్ షేర్ పల్లి స్వామి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, మండల యూత్ అధ్యక్షులు అబ్బుల లోకేష్ గౌడ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు కమటం మల్లేశం, ఉపాధ్యక్షులు పల్లె అనిల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, బాల్తే వెంకటేశం, బొమ్మెర శ్రీధర్, ఉత్తం నరేష్, జీడిపల్లి రమేష్, బోయిని పరశురాములు, మారి దుబ్బరాజు, తిప్పనబోయిన స్వామి, తిప్పనబోయిన పున్నవ్వ తిప్పనబోయిన విజయ, పల్లె దేవానంద్ పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు.

# ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయాలి

- **కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు**
- **కలెక్టర్ రాహుల్ రాజ్**

**రామాయంపేట, (ప్రజా స్వరం) :**

మెదక్ జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగవంతంగా సాగుతున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం సందర్శించారు. ధాన్యం కొనుగోలు తీరును అడిగి తెలుసుకున్నారు, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు వేగవంతంగా చేపట్టాలని సేకరించిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించేందుకు ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 67 రైస్ మిల్లులకు దాన్యం తరలిస్తున్నామని, మరో కొన్ని రోజుల్లో 20 రైస్ మిల్లులు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ఇప్పటివరకు 95 వేల మెట్లు టన్నుల ధాన్యం సేకరించామని, గతంలో 2 లక్షల 91 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించామని, ఈ సంవత్సరం అంతకన్నా ఎక్కువగా మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేశామని, ప్రభుత్వాన్నిబంధనల మేరకు దాన్యం కొనుగోలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.



# బీజేపీ నాయకుల సంబురాలు





**మెదక్, నవంబర్ 14 (ప్రజా స్వరం) :**

బీహార్ ఎన్నికల్లో బీజేపీ భారీ విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం మెదక్ పట్టణంలోని ఆర్టీసీ డిపో చౌరస్తా వద్ద బిజెపి నాయకులు ఆధ్వర్యంలో టపాసులు కాల్చి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ బీహార్ ఎన్నికల్లో బిజెపి పార్టీ భారీ విజయం సాధించిన సందర్భంగా సంబరాలు జరుపుకుంటున్నట్లు తెలిపారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న పాలనకు బీహార్ ఎన్నికల ఫలితాలు నిదర్శనమన్నారు. దేశ ప్రజలంతా నరేంద్ర మోడీ పాలననే కోరుకుంటున్నారన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా డబుల్ ఇంజన్ సర్కార్ అధికారంలోకి వస్తుందని వ్యక్తం చేశారు. అనంతరం ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, బిజెపి నాయకులు ప్రభాకర్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన కాంగ్రెస్ సంబురాలు






**నార్సింగి, నవంబర్ 14 (ప్రజా స్వరం) :**

జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24,711 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందిన సందర్భంగా మండల కేంద్రంలో శుక్రవారం ఎస్.బీ.ఐ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తల సంబురాలు అంబరాన్ని అంటాయి. కాంగ్రెస్ నాయకులు యెన్నం రాజేందర్ రెడ్డి, బక్కన్నగారి సంపత్ రెడ్డిల ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం పట్టణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ కు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉపఎన్నిక విజయం కాంగ్రెస్ బిజెపి లకు చెంపపెట్టు లాంటిదని, కథ పది సంవత్సరాల్లో జరగని అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోచేసి చూపిందని, రేవంత్ రెడ్డి ఇస్తున్న సంక్షేమ ఫలాలు ప్రతి పేదవాడి చెంతకు చేరేలాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ తెచ్చిన 6 గ్యారంటీలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఇదేవిధంగా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సేవా దళ్ రాష్ట్ర కార్యదర్శి ఈరప్ప యాదగిరి యాదవ్, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, మండల ఫిషర్మెన్ అధ్యక్షుడు గుర్రాల సుధాకర్, ఇందిరమ్మ కమిటి సభ్యులు అంచనూరి రాజేష్, ప్రభాకర్, స్వామి, చందూ యాదవ్, జహీర్, ఆటో జానీ తదితరులు పాల్గొన్నారు.

# మృత్యువుతో పోరాడి ఓడిన హరి

**దౌల్తాబాద్ నవంబర్ 14 (ప్రజాస్వరం) :**

సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో ఒక సాధారణ కుటుంబం తమ బంగారు బిడ్డను కోల్పోయి అంబరాన్ని తాకే దుఃఖంలో మునిగిపోయింది. జీవితం తన మీద వేసిన అన్యాయానికి, విధి తన భవిష్యత్తును దోచుకెళ్లిన తీరు చూసి గ్రామం మొత్తం కన్నీటిలో మునిగిపోయింది. గ్రామానికి చెందిన యువకుడు క్యారగారి హరికృష్ణ (20) ఈ నెల 5వ తేదీన మెదక్ జిల్లా చేగుంట మండల పరిధిలోని కర్ణంపల్లి ఎల్లమ్మ దేవాలయం వద్ద రోడ్డుప్రమాదానికి గురయ్యాడు. రోడ్డుదారిలో గేదెలను నిర్లక్ష్యంగా వదిలేయడం కారణంగా హరివాహనం ఢీకొని తీవ్ర గాయాలపాలయ్యాడు. గాయపడిన హరికృష్ణను తక్షణమే స్థానికులు వైద్యం కోసం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా హరికృష్ణ తలకు బలంగా దెబ్బ తగలడంతో కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం ఆర్వీఎం ఆసుపత్రికి తరలించిన విషయం తెలిసినదే కాగా కొన్ని రోజులుగా మృత్యువుతో పోరాడుతూ చివరకు శుక్రవారం ప్రాణాలు విడిచాడు. మరణవార్త వినగానే కుటుంబ సభ్యుల పట్ల గ్రామం చీకటి దుప్పటి కప్పుకున్నట్లయింది. తల్లిదండ్రులు మృతుడి తల్లిదండ్రులు తమ బిడ్డను చూసి వంకర చూపు కూడా పెట్టని పరిస్థితిలో, ఈ విపత్తు వారిని విషాదంలో ముంచేసింది. ప్రమాదం పై తండ్రి గోపాల ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**రోడ్డుకి ఇరుపక్కల పశువులను కట్టేయకండి**

ఈ ఘటన మరోసారి రొడ్డులుపై పశువులను కట్టడం ఎంతటి ప్రమాదకారమో సమాజానికి గుర్తు చేసింది. ఓ ఇంటి వెలుగు ఆరిపోయాక కూడా, ఇలాంటి నిర్లక్ష్యాలు తగ్గుతాయా? అనేది ఇప్పుడు ప్రతిఒక్కరూ ఆలోచించాల్సిన ప్రశ్నగా మారినది.



# ఆదర్శ పాఠశాలలో ఎకో బజార్




**దుబ్బాక , నవంబర్ 14 (ప్రజాస్వరం) :**

తెలంగాణ ఆదర్శ పాఠశాల లచ్చపేటలో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు, వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసారు. పేరెంట్స్ మీటింగ్ సందర్భంగా సమాజ అవగాహన కార్యక్రమం లొ భాగంగా NGC క్లబ్ ఆధ్వర్యంలో ఏకో క్లబ్ ఆక్టివిటీస్ లొ భాగంగా ఏకో క్లబ్ ఇంచార్జ్ రాదారి నాగరాజు ఆధ్వర్యంలో 6 నుంచి 10 తరగతుల విద్యార్థులు చేత ఎకో బజార్ నిర్వహించారు. ఇందులో భాగంగా పర్యావరణహితమైన వస్తువులను ప్రదర్శనకు ఉంచారు. వీటిలో వివిధ రకాలైన సహజ రంగులు, సబ్బులు, పెన్స్ పెన్సిల్స్ టూత్ బ్రష్, మిల్లెట్స్ ఆధారిత ఉత్పత్తులు,ఎల్ఈడి బల్బులు ఉపయోగం, సోలార్ ఆదారిత విద్యుత్ పై అవగాహనా నిర్వహించడం మొదలైన ఉత్పత్తులకు సంబంధించిన 12 స్టాల్స్ ఏర్పాటు చేశారు,చెత్త ద్వారా వర్మీ కంపోస్ట్ తయారు చేసే విధానం, పొడి, తడి చెత్తలను వేరు చేసే పద్ధతి, విద్యార్థుల స్వయంగా తయారు చేసిన జనుము, కాటన్ సంచులను, మిల్లెట్స్ తో తయారు చేసిన తీపి పదార్థాలను ప్రదర్శనలో అమ్మకానికి పెట్టారు. విత్తన బంతుల తయారు వ్యర్థాల నిర్వహణ గూర్చి అవహేళన నిర్వహణ ఈ సందర్భంగా పాఠశాలకు విచ్చేసిన తల్లిదండ్రులు ఎక్కువ బజార్లో స్టాల్స్ ను సందర్శించారు విద్యార్థులు సహజ ఉత్పత్తుల ప్రాధాన్యతను వాటిని ఉపయోగించవలసిన అవసరాన్ని తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు స్టాల్స్ ను సందర్శించి విద్యార్థులు తయారుచేసిన వస్తువులను కొనుగోలు చేశారు. ప్రిన్సిపల్ బుచ్చిబాబు మాట్లాడుతూ ఎకో బజార్ నిర్వహించడం వల్ల విద్యార్థులు పాఠశాలలో మాత్రమే కాకుండా ఇంటి వద్ద కూడా పర్యావరణహిత వస్తువులను ఉపయోగిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో స్టాల్స్ గైడ్ టీచర్స్ గా ఉపాధ్యాయనీ జ్యోతి,సుమన్ లత కల్పన,కళ్యాణి మంగ. రాజు శ్రీనివాస్ లు వ్యవహారించారు ఉపాధ్యాయులు మదన్ మోహన్ నరేష్ రవి సాయి కిషోర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ లొ విద్యార్థులు సెల్ఫీ తీసుకొని పర్యావరణ ప్రచారం చేస్తామని తెలిపారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

- **మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి**

**దౌల్తాబాద్, నవంబర్ 14( ప్రజాస్వరం ) :**

నేటి బాలలే రేపటి పౌరులని పాఠశాల తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మాణం అవుతుందని రాయపోల్ మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో చాచా నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. రాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ పాల్గొన్నారు ఈ వేడుకలలో చాచా నెహ్రూ వేషధారణలో అలరించి విద్యార్థులతో సందడిగా గడిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జన్మదినమును జాతీయ బాలల దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని అన్ని పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే ప్రతి ఒక్కరు జీవితంలో లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యాన్ని సాధించే దిశగా ప్రణాళిక బద్ధంగా విద్యను అభ్యసించాలన్నారు. పాఠశాల తరగతి గదిలోనే దేశ భవిష్యత్ నిర్మాణం అవుతుందని, అలాంటి పాఠశాలలో ఉపాధ్యాయుల చేత విద్యాభ్యాసం నేర్చుకుని తల్లిదండ్రులకు, గ్రామానికి గొప్ప పేరు తీసుకురావాలన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో కత్తిపోటు తప్పిన కలం పోటు తప్పదని అటెండర్ స్థాయి నుంచి ఐఏఎస్, ఐపీఎస్ స్థాయి వరకు వార్డు సభ్యులు స్థాయి నుంచి ప్రధాన మంత్రి, రాష్ట్రపతి స్థాయి వరకు ప్రతి ఒక్కరూ పాఠశాలలో ఉపాధ్యాయుల చేత విద్యను అభ్యసించాల్సిందే అన్నారు. కాబట్టి విద్యార్థులు అందరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పిలు, అంగన్వాడి టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా బాలల దినోత్సవం






**దౌల్తాబాద్, నవంబర్ 14 (ప్రజాస్వరం) :**

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన దౌల్తాబాద్ లో శ్రీ వివేకానంద విద్యాలయంలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్ల పురుషోత్తం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థినీ-విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. నవంబర్ 14కు సంబంధించిన అనేక కార్యక్రమాలను స్వయంగా విద్యార్థులే చేపట్టడం విశేషం. కొంతమంది విద్యార్థులు బాలల దినోత్సవంపై పాటలు ఆలపించగా, మరికొందరు చిన్న నాటికల ద్వారా సందేశాత్మక ప్రదర్శనలు అందించారు. ఇంకొందరు విద్యార్థులు ఉపన్యాసాల రూపంలో బాలల దినోత్సవపు ప్రాధాన్యాన్ని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో ఓ విద్యార్థి హనుమాన్ చాలీసాను కంఠస్థం చేసి వేదికపై చదవడం సందర్శకులను ఆకట్టుకుంది. కార్యక్రమం ముగింపు సందర్భంగా పాఠశాల యాజమాన్యం తరపున వివిధ విభాగాల్లో మెరుగైన ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయడంతో పాటు, హనుమాన్ చాలీసా పఠించిన విద్యార్థికి ప్రత్యేక బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకృతం విద్యార్థి పాల్గొన్నారు.

# మంజీరా విద్యాలయంలో చిల్డ్రన్స్ డే వేడుకలు




**రామయంపేట. 14:( ప్రజా స్వరం ) :**

మెదక్ జిల్లా రామయంపేట్ పట్టణంలో మంజీర విద్యాలయంలో ఈరోజు నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది . పిల్లలందరూ రకరకాల వేషధారణలో వచ్చి అందర్నీ ఆకట్టుకోవడం జరిగింది. వివిధ రకాల నృత్య ప్రదర్శనలతో ఆనందంగా గడపడం జరిగింది . పిల్లలందరూ నెహ్రూ గురించి ,బాలల దినోత్సవం అంటే వారికి ఎందుకు ఇష్టమో చక్కగా ఉపన్యసించడం జరిగింది .వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలో పాల్గొనడం జరిగింది .ఇందులో భాగంగా వాసవి మాట్లాడుతూ ఈరోజు నవంబర్ 14న బాలల దినోత్సవం ఎందుకు జరుపుకుంటున్నాం. అనేది వివరించడం జరిగింది ప్రధాని అయినటువంటి నెహ్రూ జి పుట్టినరోజు సందర్భంగా 1957 నుంచి బాలల దినోత్సవం అధికారికంగా ప్రకటించడం జరిగింది. పిల్లలే దేశ భవిష్యత్తు అందుకే మనం బాగా చదవాలి మంచి లక్ష్యాలు పెట్టుకోవాలి, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలి రోజు కేవలం ఆటలు, వినోదం మాత్రమే కాదు భవిష్యత్తు కోసం సంకల్పం చేయాల్సిన రోజు గా చూడాలి మన కలలు పెద్దగా ఉండాలి. కృషి పటిష్టంగా ఉండాలి. చిన్నపిల్లలు కల్మషం లేని మనసు వారి ఆలోచనలు నెహ్రూ గారికి ఎంతో నచ్చేవి మంచి విద్య, మంచి విలువలు ,మంచి ఆచరణతో ముందుకు సాగాలి అని ఎక్కువసేపు పిల్లలకి సమయం ఇచ్చేవాడు. పిల్లల్లో నాయకత్వ గుణాలు ,ఆత్మవిశ్వాసం , సమాజ సేవాభావం పెంపొందించాలి .అందుకే ఈరోజునే బాలల దినోత్సవం గా పిల్లలకి "ఫ్రీడం దేగా "ప్రతి పాఠశాలలో నిర్వహించడం జరుగుతుంది. నేటి బాలలే రేపటి మన భారతదేశ భవిష్యత్తు. పిల్లలందరికీ విద్య అవసరం అందుకే బాల కార్మికులు లేకుండా సర్వ శిక్ష అభియాన్ని ప్రారంభించి ప్రతి విద్యార్థి చదువుకునేటట్టుగా చేయడం జరిగింది. గాంధీజీ కూడా మనం ఈ ప్రపంచంలో యుద్ధానికి వ్యతిరేకంగా నిజమైన శాంతిని కొనసాగించాలంటే పిల్లలతో ప్రారంభించాలి అని చెప్పడం జరిగింది. అందరూ అనుభవించే బాల్యం భగవంతుడు ఇచ్చిన ఓ మూల్యమైన వరం అభం శుభం తెలియని పసి మనసులు తోటలో అప్పుడే పరిమళించిన పువ్వులు కాబట్టి ఇలాంటి బాల్యం ఎంతో మధురం ,ఎన్నో మధురమైన స్మృతులతో, తల్లిదండ్రులతో, కుటుంబ సభ్యులతో, స్నేహితులతో గురువులతో గడపాలి. అని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల క రెస్పాండ్ జితేందర్ రెడ్డి వాసవి ,ప్రిన్సిపల్ సురేష్ ,అనిల్ ,శ్రీశైలం మీనా ,మౌనిక , సాగరిక శ్రీనిత సంధ్య ,భావన తదితరులు పాల్గొన్నారు




## సైకిల్ ను ఢీ కొట్టిన లారీ, సైకిల్ పై వెళ్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి

**నార్సింగి నవంబర్ 14 (ప్రజా స్వరం)**

ధాన్యం లోడు లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి నార్సింగిమిర్జాపల్లి ప్రధాన రహదారిపై సైకిల్ పై వెళ్తున్న ఒక వ్యక్తిని లారీ ఢీకొట్టడంతో లారీ చక్రాల కింద పడి వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. గుర్తుపట్ట లేని విధంగా మృతదేహం ఉండడంతో మృతుడు ఎవరు అనేది తెలియాల్సి ఉంది. లారీ డ్రైవర్ లారీని పక్క కాఫీ అక్కడే నుండి పరారయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలం చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.

## కొడుకును చితకబాదిన తండ్రి పై కేసు నమోదు

**రామయంపేట. 14:(ప్రజా స్వరం)**



ఓ కసాయి తండ్రి ఎటువంటి కారణం లేకుండా నాలుగేళ్ల కన్న కొడుకుని చితకబాదిన సంఘటన రామాయంపేట మండలం అక్కన్నపేట లో చోటుచేసుకుంది. పోలీసుల వివరాలు ప్రకారం.. గురువారం రాత్రి అక్కన్నపేట గ్రామానికి చెందిన ముత్యం సత్యనారాయణ తాగిన మైకంలో ఇంటికి వెళ్లి ఎటువంటి కారణం లేకుండా తన కొడుకు వంశీని వీపుపై కర్రతో చితకబాదాడు. వీపుపై వాపు గాయాలు అవడంతో కుటుంబ సభ్యులు వంశీ చికిత్స నిమిత్తం మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేస్తున్నారు. చిన్నపిల్లడిని చితకబాదిన తండ్రి పై పోలీసులు కేసు నమోదు చేసారు.



## బాలల దినోత్సవ వేడుకలతో దౌల్తాబాద్

**దౌల్తాబాద్ నవంబర్ 15(ప్రజా స్వరం) :**

బాలల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలతో పాటు ఉపాధ్యాయ-తల్లిదండ్రుల దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చామకూర అనిల్ కుమార్ మాట్లాడుతూ భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రుల సమావేశం కూడా నిర్వహించారు. ప్రతి విద్యార్థి అభివృద్ధి కోసం తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పిల్లలు ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తెచ్చిపెట్టాలని ఆయన సూచించారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల ప్రగతిపట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# బీఆర్ఎస్, బీజేపీ కుట్రలను బహిర్గతం చేసిన ఎన్నికల ఫలితాలు

- **రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు నిదర్శనంగా నవీన్ యాదవ్ గెలుపు**
- **తుంకి కాల్వా లో పటాకులు కాల్చి సంబరాలు**

**గజ్వేల్ /వర్గల్ నవంబర్ 14 (ప్రజాస్వరం)**

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలకు నిదర్శనంగా జూబ్లీహిల్స్ ఎన్నికలు గెలుపుని చ్చాయని మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు సాయి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు గ్రామ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ మెంబర్ కొండగల్ల గణేష్, శ్రీరాం సంతోష్ తో కలిసి శుక్రవారం తుంకి కల్వ లో టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్న సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని కేంద్ర మంత్రులు కులం, మతం పేరిట రాజకీయాలు చేసిన బిజెపికి తగిన బుద్ధి చెప్పినట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా గత ఎంపీ ఎన్నికల్లో సుమారు 70 వేల ఓట్లు సాధించిన బిజెపి ప్రస్తుతం డిపాజిట్ కోల్పోయిందని విమర్శించారు. బిజెపి ఓట్లన్నీటిని బిఆర్ఎస్ పార్టీకి డైవర్ట్ చేయగా, ఆ కుట్రలను జూబ్లీహిల్స్ ప్రజలు గుర్తించి తగిన శాస్తి చేసినట్లు హెచ్చరించారు. ముఖ్యంగా రాష్ట్రంలో ప్రజా పాలన చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ఈ గెలుపు అంకితం కాగా, రోజురోజుకు బిఆర్ఎస్ క్షీణిస్తోందని ఎద్దేవా చేశారు. కేవలం డబ్బులు నమ్ముకుని గత పది ఏళ్లపాటు రాజకీయాలు చేసిన ఆ పార్టీకి రేవంత్ రెడ్డి చుక్కలు చూపిస్తుండగా, తాను చేసిన పాపాలతో వణికిపోతున్న కెసిఆర్ బయటకు రాని దుస్థితి నెలకొందని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయ పరంపర కొనసాగిస్తుందని, తాము చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నట్లు చెప్పారు. కాంగ్రెస్ అగ్రనేత నేత రాహుల్ గాంధీ ఆదేశాలతో రాష్ట్రంలో చేపట్టిన పథకాల సద్వినియోగంతో నవీన్ యాదవ్ గెలుపు సాధ్యపడిందని వివరించారు. ఈ కార్యక్రమంలో సహదేవ్, శ్రీను, నాగరాజు, బాబు, భాస్కర్, వెంకటేష్, మల్లేష్, బాలు, అనిల్ తదితరులు పాల్గొన్నారు




## కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు

**మాసాయిపేట నవంబర్ 15 (ప్రజాస్వరం)**

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడంతో హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించిన అనంతరం టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మరోసారి పట్టం కట్టారని వారన్నారు. రాబోవు రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు

## చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరం ఎంఈఓ సత్యనారాయణ రెడ్డి

**దౌల్తాబాద్ నవంబర్ 14(ప్రజాస్వరం)**

విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచి చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరమని మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం చిన్నమాసాన్ పల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మంగోల్ కు చెందిన ఎండి సలీం సహకారంతో క్రీడా దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి చదువుతోపాటు క్రీడలలో రాణించినప్పుడే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని క్రీడలు శారీర దృఢత్వానికి మానసిక ఎదుగుదలకు ఉపయోగపడతాయన్నారు. క్రీడల ద్వారా విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు నైపుణ్యత పెంపొందుతాయన్నారు.పాఠశాల అభివృద్ధికి దాతలు, గ్రామస్తులు సహకరిస్తుంటే పాఠశాల అద్భుతంగా తీర్చిదిద్దబడతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో మాదిరిగా ప్రభుత్వ పాఠశాలలో కూడా ఏకరూప దుస్తులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు క్రీడా దుస్తులు ఏర్పాటుకు సహకరించిన ఎండి సలీం కు ఘనంగా సన్మానం చేసి ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో రాయపోల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దూరి శ్రీకాంత్, ఉపాధ్యాయులు కళ్యాణి, సిఆర్పి ఎల్లా గౌడ్, గ్రామస్తులు సొక్కం స్వామి, లింగారెడ్డి పల్లి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

- **మాజీ ఉపసర్పంచ్ హనుమంతరావు**

**రామయంపేట. 14:(ప్రజాస్వరం)**

మెదక్ జిల్లా రామయంపేటరామయంపేట మండలంలోని దంతేపల్లిలో గురువారం సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకుడు హన్మంతరావు ప్రారంభించారు. గ్రామంలో 400 మీటర్ల మేర రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రూ. 15 లక్షలు మంజూరు చేయించారని ఆయన తెలిపారు. నాణ్యతగా పనులు నిర్వహించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు హన్మంతరావు, గ్రామశాఖ అధ్యక్షుడు నక్కిర్తి స్వామి, నాయకులు గొల్ల కిషన్, కిష్టయ్య, నక్కిర్తి శ్యాంరాజ్, రమేశ్, బాబు, తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ ప్రజలు కనబరచిన నమ్మకానికి కృతజ్ఞతలు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ

- **రేకులకుంట మల్లిఖార్జున స్వామి ఆలయ డైరెక్టర్ పెంబర్తి బాలకిషన్ :**

**దుబ్బాక , నవంబర్ 14 (ప్రజాస్వరం) :**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంపై జరిగిన స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించినందుకు పార్టీ నాయకులు ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.గత పది సంవత్సరాల కష్టకాలం, రెండు సంవత్సరాల సంక్షేమ కార్యక్రమాల ఫలితమని ఈ విజయం భావిస్తున్నామని పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేసి, అర్హులైన ప్రజలకు అందజేస్తామని సంకల్పపడ్డామని, స్థానిక ఎన్నికల్లో మెజార్టీ సీట్లు సాధించి రాష్ట్రంలో ప్రజా పాలన దిశగా వింత అడుగులు వేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మరో ఐదు సంవత్సరాలు అధికారంలో కొనసాగుతూ ప్రజల బలోపేతానికి కృషి చేస్తుందని ప్రకటించారు.ఈ ఎన్నికల్లో ఓటు వేసిన ప్రతి ఒక్కరికి రేకులకుంట మల్లిఖార్జున స్వామి ఆలయ డైరెక్టర్ పెంబర్తి బాలకిషన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# కాంగ్రెస్ కు ఎదురు లేదు : విట్టల్ రెడ్డి

మనోహరబాద్ ( ప్రజాస్వరం ) : జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు అని మనోహరబాద్ వైస్ ఎంపీపీ విట్టల్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన నవీన్ యాదవ్ ను కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ర్యాలీలో పాల్గొని నవీన్ యాదవ్ తండ్రి శ్రీశైలం యాదవ్ కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం మీరు ప్రజలకు చేసిన సేవలను ఇక్కడి ప్రజలు మరువలేదని మీ సేవలే ఈరోజు మీ కుటుంబాన్ని గెలిపించాలని శ్రీశైలం యాదవ్ తో విట్టల్ రెడ్డి అన్నారు. రానున్న ఎన్నికల్లో కూడా మరింత మెజారిటీతో గెలుపొంది నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని రహమత్ నగర్ లో పటాకులు కాల్చి స్వీట్లు పంచి పెట్టారు. నియోజకవర్గంలో నవీన్ యాదవ్ గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేసిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ వెలువడిన ఉప ఎన్నికల ఫలితాలు ప్రజా పాలన ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు మరింత ఊపునిచ్చాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలనలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు చేస్తున్న మేలు గుర్తించి నియోజకవర్గ ప్రజలు చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిపించడం జరిగిందని అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలను సీఎం రేవంత్ రెడ్డి ఎన్నడూ మర్చిపోలేదని నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేయడం ఖాయమని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రచార ముందు ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ పై వారు చేసిన ఆరోపణలను వారు చేసిన ప్రజలు ఎవరు నమ్మలేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తట్టుకునే పార్టీ అడ్డుకునే నాయకుడు రాష్ట్రంలోనే లేదని అన్నారు. ఎన్నికలకు ముందు గొప్పలు చెప్పకున్న ఏ పార్టీ నాయకుని హామీలను, కాంగ్రెస్ పై చేసిన ఆరోపణలను జూబ్లీహిల్స్ ప్రజలు నమ్మలేదని వారిని ఓడించి తగిన బుద్ధి చెప్పారని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయ దుందుభి మోగిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి ఆంజనేయులు గౌడ్ లతోపాటు రహమత్ నగర్ వాసులు శాంతా కుమార్, సాంసంగ్, రాములు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.








# అక్రమానికి పాల్పడుతున్న డివైఎస్ఓ పై చర్యలు తీసుకోవాలి

- సీనియర్లను తొక్కేసి పైరవిలతో పోస్ట్ కొట్టేసి క్రీడా స్ఫూర్తికి విఘాతం..?
- నిబంధనలను తుంగలో తొక్కుతున్నవైనం
- యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు శ్రీకాంత్

దుబ్బాక , నవంబర్ 14 (ప్రజాస్వరం) : అక్రమానికి పాల్పడుతున్న డివైఎస్ఓ జంగపల్లి వెంకట నరసయ్య పై చర్యలు తీసుకోవాలని, క్రీడా కారులకు తీవ్రంగా అన్యాయం చేస్తున్నారని యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు బూరని శ్రీకాంత్ (కరాటే) అన్నారు. శుక్రవారం అయన మాట్లాడుతూ... జిల్లా క్రీడలు, యువజన శాఖ అధికారి జంగపల్లి వెంకట నరసయ్య వల్ల దుబ్బాక పరిసర ప్రాంతాల్లో కరాటే కోచింగ్ పనుల్లో అన్యాయం జరిగినదని ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. దుబ్బాక పరిసర ప్రాంతాల్లో గత పది సంవత్సరాలుగా కరాటే క్లాసులు నిర్వహిస్తూ, పలు స్కూళ్ల విద్యార్థులను రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లిన అనుభవజ్ఞులైన కరాటే మాస్టర్లు అధిక కృషి చేసి అనేక గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించారని గుర్తు చేశారు. విద్యార్థులు క్రమంగా క్రీడా ప్రావీణ్యాన్ని పెంపొందించుకునే ఈ సందర్భంలో వారికి సరైన గుర్తింపు ఇవ్వకుండా, అనుభవం లేని వేరే ప్రాంతానికి చెందిన కరాటే మాస్టర్‌కు అవకాశం ఇవ్వడం అన్యాయంగా ఉందన్నారు. దుబ్బాక ప్రాంతంలో క్రీడా ప్రతిభను పెంపొందించే ఉద్దేశ్యంతో కృషి చేస్తున్న స్థానిక కరాటే మాస్టర్లను పక్కనపెట్టడం వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని, డీవైఎస్ఓ జిల్లా క్రీడలు,యువజన శాఖ అధికారి జంగపల్లి వెంకట నరసయ్య నిర్ణయం పునరాలోచన చేయాలని, స్థానికంగా సుదీర్ఘంగా సేవలందిస్తున్న కరాటే మాస్టర్లకు ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, సమస్యను పరిశీలించి దుబ్బాక ప్రాంత క్రీడా అభివృద్ధికి అన్యాయం జరగకుండా తగిన సూచనలు ఇవ్వగలరని తెలిపారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999